

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 311 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 08, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# దళిత మంత్రిపై జులుం

మీడియా వింటుందన్న సంగతిని గుర్తించకుండా మాటలు జారాడు

క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ పార్టీ ఇవ్వేనా నీకు నేర్పింది

ఆర్టీసీ టెండర్లలో జరుగుతున్న దోపిడీకి కారకులెవరో మంత్రి తెల్పాలి

రానున్న ఎన్నికల్లో మీ భరతం పడతాం తస్మాత్ జాగ్రత్త

మంత్రి పొన్నం తక్షణమే క్షమాపణ చెప్పాలని మాదిగ మేధావులు డిమాండ్

కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ ఏం చేస్తుంది

మంత్రి మాటలు ఎన్నో విభేదాలకు,వివాదాలకు దారితీస్తున్నాయి

అహంకారపు మాటల్ని సమర్థించుకుంటున్నారు సిగ్గులేదా.!

మాదిగల ఆగ్రహానికి గురికాకు దాన్ని తట్టుకోలేవు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అహంకార పూరిత మాటలు తీరని వివాదాస్పదానికి దారితీసాయని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు.మంత్రి హోదాలో ఉండి పత్రికా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ ను నోటికొచ్చినట్లు తిట్టడం యావత్ మాదిగ జాతిని కించపరిచేలా ఉందని నిలదీశారు.రాష్ట్ర మంత్రిగా కొనసాగుతూ సహచర మంత్రి పట్ల దురుసుగా అహంకారపూరితంగా మాట్లాడడం పట్ల తెలంగాణ వాదులు తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ టీంకు కండ్లు కనిపించట్లేవా చెవులు వినిపించట్లేదా అంటూ గుర్తు చేశారు.”వానికి టైం అంటే ఏం తెలుసు జీవితం అంటే ఏం తెలుసు వాడో దున్నపోతు వానికి ఏం తెలవదు” అంటూ సహచర మంత్రిపై దురహంకారంతో మాట్లాడడం మంత్రి పొన్నం దిగజారుడుతనానికి గుర్తుగా భావించాలన్నారు.మంత్రి హోదాలో ఉంటూ ఇలాంటి వాక్యాలు చేసిన

- మిగతా 2లో..

## సహచర మంత్రిపై వ్యాఖ్యలు

పొన్నం ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

అడ్లూరి లక్ష్మణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదు

అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

కమిషన్‌కు ఫిర్యాదు చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

జై భీమ్ న్యూస్, హైదరాబాద్



తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు దాఖలైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అందుకు ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. సహచర మంత్రి అన్న విజ్ఞత లేకుండా, ప్రజల్లో ఉన్నామనే ఆలోచన లేకుండా మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి లక్ష్మణ్‌ను దూషించడం సరికాదని, దీనిని తాము ఖండిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను తక్షణమో సుమోటోగా స్వీకరించి అట్రాసిటీ కేసు నమోదు చేయడంతోపాటు కమిషన్ తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శిల దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు.

## ఆర్టీసీ ఛార్జీల పెంపు దారుణం

ప్రజలపై భారం మోపడమేనన్న కెటిఆర్



2

## హిమాచల్‌లో ఘోర ప్రమాదం..

బస్సుపై విరిగిపడిన కొండచరియలు.. 18 మంది మృతి

హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో ప్రమాదం

ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు

కొనసాగుతున్న సహాయక చర్యలు

2



## మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై పొన్నం ప్రభాకర్ వ్యాఖ్య


మంద కృష్ణ మాదిగ ఆగ్రహం

మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రిని అవమానించారని మండిపాటు

మంత్రి వివేక్ ఆ వ్యాఖ్యలను ఖండించకపోగా సమర్థించినట్లు హావభావాలు ప్రదర్శించారని విమర్శ

సమస్య త్వరగా పరిష్కారం కావాలని కోరుకుంటున్నట్లు వెల్లడి

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV

# దళిత మంత్రిపై జులుం

మొదటి పేజీ తరువాయి

నాయకున్ని కాంగ్రెస్ పార్టీ వెనకేసుకు రావడం విచిత్రంగా ఉందన్నారు.బీసీ రిజర్వేషన్ల కేసులోతీవ్రమైన అన్యాయం జరగడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ సమర్పించిన కమిటీనే కారణమని నిలదీశారు.2011 బీసీ జనాభా జాబితాను 2024 జతపరిచిన మహా మేధావి బీసీ నేతగా చెప్పుకొని మంత్రి పదవిలో కొనసాగడం సిగ్గుచేటుగా భావించాలన్నారు. వివాదాస్పదాలకు కీరఫ్ అడ్రసులుగా తయారవుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు మంత్రులు నాయకులు ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధిలేకనే ఇలాంటి దిగజారుడు పనులకు పూనుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు.మంత్రి హోదాలో ఉండి సహచర మంత్రికి ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రజాస్వామ్యవాదులు మంత్రి పొన్నం ప్రభాకర్ పై తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారని తెలిపారు.గౌడ కులస్తులంటే ఎనలేని ప్రేమానురాగాలతో కలిసిమెలిసి ఉండే మాదిగ కులాన్ని మాదిగ మంత్రిని మాదిగ కులస్తులను కించపరచిన మంత్రి పొన్నం ప్రభాకర్ను మంత్రి శాఖనుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.కేవలం ఒక్క మంత్రి మాట్లాడిన మాటలతో రెండు కులాల మధ్య తీరని విభేదాలకు దారి తీస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.సహచర మంత్రులను గౌరవించక పోయిన పర్వాలేదు గాని అందరి ముందు అవమానకరంగా మాట్లాడడం సీనియర్ కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్కు తగునా అంటూ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలు దినదినానికి పెరిగిపోతూ ఉండగా రాష్ట్ర మంత్రిగా తన శాఖలోనే ఎక్కడ లేనన్ని సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని వాటన్నిటిని ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపించాల్సిన మంత్రి పొన్నం రాజకీయ అవివేకిగా మాట్లాడడం తన మూర?త్వంల భావించాలన్నారు.అది కూడా మరో సహచర రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ముందు మాట్లాడడం మరో వివాదాస్పదానికి దారి తీసింది అన్నారు.అణగారిన వర్గాలలో ఒకరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి పొన్నం చేసిన వాక్యాలపై ఇప్పటివరకు వ్యతిరేకంగా గాని ఘాటుగా గాని మాట్లాడింది లేదంటే మాదిగ జాతి క్రమశిక్షణ ఎంత గౌరవంగా ఉంటుందో ప్రజాస్వామ్యవాదులు తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.ఇలాంటి రెచ్చగొట్టే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వెనకేసుకొస్తున్నాడో దళిత మాదిగ జాతికి సమాధానం చెప్పాలన్నారు.మంత్రిగా తప్పుడు మాటలు మాట్లాడితే ముఖ్యమంత్రికి బాధ్యత లేదా అంటూ గుర్తు చేశారు.బగ్గ మంటున్న ప్రజాస్వామ్యవాదులు మాదిగ జాతి బిడ్డలను ఆవేశాలకు గురి చేయొద్దన్నారు మాదిగ మేధావులు మీకన్నా ఎందులో తక్కువో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.ఆర్టీసీ టెండర్లలో ఉచిత బస్సు సౌకర్యాలలో అనేక లోసుగులు ఉన్నాయని మొదటి నుండి తెలంగాణ వాదులు మహిళలు ఘోరాతి ఘోరంగా విమర్శిస్తుండగా వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా ఆడంబరాలతో తిరుగుతున్న మంత్రుల పట్ల తెలంగాణ ప్రజలు గుర్రుగా ఉన్నారని తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాదిగ జాతికి క్షమాపణ చెప్పకుంటే క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చెలరేగే ఆస్కారం ఉందని గుర్తు చేశారు.2009లో మాదిగ హక్కుల పోరాట రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ కొరకు గాంధీభవన్ ముట్టడి చేసిన విషయాన్ని పొన్నం ప్రభాకర్ మర్చిపోవద్దని గుర్తుకు చేశారు.ప్రాణాలకు తెగించడంలో ఉద్యమాలకు కేంద్ర బిందువుగా నిలబడడంలో మాదిగ జాతి సహసమే వేరని దానిని కించపరిచేలా చూస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని అలాంటి పరిస్థితిలే మరలా పుణరావృతమైతే భరతం పట్టడం ఖాయమని హెచ్చరించారు.మాదిగ జాతిని తట్టుకొని పొన్నం ప్రభాకర్ స్వేచ్ఛగా ప్రజా కార్యక్రమాలు చేయగలరా అంటూ గుర్తు చేశారు.ఏం చేసినా ఏది మాట్లాడినా ఎలాంటి దురాహంకారాన్ని ప్రదర్శించిన మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు ఎవరు ఏమి అడగలేరు ఎవరూ మందలించలేరు అనుకోవడం అవివేకమే కదా అని తెలిపారు.మంత్రి అహంకార స్వభావానికి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలకు తప్పకుండా బుద్ధి చెబుతామంటూ హెచ్చరించారు.జాతీయ పార్టీ క్రమశిక్షణకు విఘాతం కలిగిస్తున్న మాటలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీ కమిటీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాతీయ ఇంచార్జ్ ఎందుకు పరిగణలోనికి తీసుకోవడం లేదంటూ హెచ్చరించారు.జాతి మాత్రమే చిన్నదైనప్పటికీ జాతీయ స్థాయి స్వభావాన్ని ప్రదర్శించడంలో ఏమాత్రం దగ్గరనే విషయాన్ని మాదిగ జాతిపై అహంకారంగా మాట్లాడే నేతలు గుర్తించాలని తెలిపారు.రాకరాక వచ్చిన మంత్రి పదవిపై గిన్ని కుట్రలు చేస్తున్నారు అంటూ హెచ్చరించారు.జాతిని అవమానిస్తే చూస్తూ ఊరుకుంటాం అనుకోవడం ఎట్టి పరిస్థితుల్లో కుదరదు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరు మీద ఏం జరుగుతుందో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అహంకార ఆధిపత్యానికి ఆత్మగౌరవ పోరాటాలకు మధ్య జరుగుతున్న రాజకీయ పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడడానికి సిద్ధంగా ఉన్నారన్న సంగతిని మర్చిపోవద్దన్నారు.పదిమందికి మేలు చేసి ప్రజాస్వామ్యవాదులుగా నిలిచిపోవాల్సిన మంత్రులు విచ్చలవిడి మాటలతో ప్రజలను రెచ్చగొడుతూ ప్రజా పాలనకు విఘాతం కలిగిస్తూ ప్రజాస్వామ్యవాదులుగా చలామణి అవుతుండడం తెలంగాణ ప్రజలు సూక్ష్మంగా పసిగడుతున్నారని తెలిపారు.ఏది మాట్లాడిన చెల్లుబాటు అవుతుంది అనుకునే సోయిలేని మాటలను నుండి బయటకు రావాలని సూచించారు.మంత్రి పదవుల హోదాకు గౌరవాన్ని నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు.అధికారపు అహంకారం ఎంత కాలం నిలువదని నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే నడుస్తుంది అనుకోవడం పచ్చి పొరపాటు అన్నారు.కులాల మధ్య చిచ్చులు పెట్టి గొడవలు రేపే ప్రయత్నం చేస్తున్న మంత్రి పున్నం ప్రభాకర్ తక్షణం తన పదజాలాలను తన స్వభావాన్ని తన మాటలను సవరించుకోవాలని లేదంటే అదే స్థాయిలో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.కులాల మధ్య రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే ఇకపై సహించేది లేదని తెలిపారు.మంత్రి శాఖ హోదాలో పొన్నం ప్రభాకర్ తెలంగాణ ప్రజలకు చేసిన మేలుపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఒకవైపు రిజర్వేషన్లు అణిచివేయబడుతుంటే వాటిని పరిరక్షించాల్సిన బాధ్యతాయుతమైన హోదాలో ఉండి గమ్మునుండడం ప్రభుత్వానికి ప్రత్యక్షంగా సహకరించడం సిగ్గు అనిపించడం లేదా అంటూ నిలదీశారు.

# ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా మెడికల్ కాలేజీలు

**ప్రభుత్వ రంగంలో వైద్య విద్యతను అందకుండా చేసే కుట్ర**

**9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శిస్తా**

**అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ**

**ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరణ**

**వైసిపి అధినేత, మాజీసిఎం జగన్ వెల్లడి**

**అమరావతి,అక్టోబర్ 7(జై భీమ్ న్యూస్):**

ఈనెల 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శిస్తానని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలాగే అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ కార్యక్రమం ఉంటుందని, మెడికల్ కాలేజీల ప్రైవటీకరణపై కరపత్రాలు పంపిణీ చేస్తామని చెప్పారు. కోటి సంతకాలను రచ్చబండ కార్యక్రమాల ద్వారా సేకరిస్తామని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కనీసం ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గ సమన్వయ కర్త ప్రతిరోజూ రెండు గ్రామాలను సందర్శిస్తాడని, అలాగే నియోజకవర్గాల్లో రౌండ్ టేబుల్స్ ద్వారా చైతన్యపరిచే కార్యక్రమాలు ఉంటాయని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కీలక విషయాలపై మాట్లాడారు. 'అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అధికారికి డిమాండ్ పత్రాలను సమర్పించాలి. జిల్లా కేంద్రాల్లో నవంబర్ 12న ర్యాలీలు జరుగుతాయి. ఒక జిల్లాలో నేను కూడా పాల్గొంటాను. నవంబర్ 23న నియోజకవర్గ కేంద్రాల నుంచి సేకరించిన సంతకాలు జిల్లా కేంద్రానికి చేరుకుంటాయి. నవంబర్ 24న సేకరించిన సంతకాలతో కూడిన వాహనాలను జిల్లా కేంద్రంలో జెండా ఊపి విజయవాడకు తరలిస్తారు. సేకరించిన ఈ సంతకాలు గవర్నర్ గారికి అప్పగించే కార్యక్రమం తదుపరి జరుగుతుంది' అని వైఎస్ జగన్ తెలిపారు. 'ప్రభుత్వ స్కూళ్లలో ఐదు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. మన హయాంలో నో వేకెన్సీ బోర్డులు చూశాం. ఎరువుల కోసం రైతులు రో÷-డడెక్కడం ఇప్పుడు చూస్తున్నాం. మన హయాంలో ఐదేళ్లలో ఎప్పుడూ అలాంటివి లేవు. ఎరువుల పంపిణీలో కూడా స్కాం చేశారు. దళారీలతో చేతులు కలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. పేదలను ఇంకా అన్యాయం చేస్తున్నారు. వారిని మరింత పేదరికంలోని నెడుతున్నారు' అని మాజీ సీఎం మండిపడ్డారు. 'భవిష్యత్తులో కూడా ఉచితంగా నాణ్యమైన వైద్యం అందనీయకుండా చేస్తున్నారు. మనం కొత్తగా పెట్టిన కాలేజీలను ఇప్పుడు తన బినామీలకు, మనుషులకు తెగనమ్ముతున్నాడు. మనం వచ్చేంత వరకూ రాష్ట్రంలో ఉన్నవి 12 గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు మాత్రమే. మనం ఒక విజన్ను ఆవిష్కరించాం. ప్రతి జిల్లాల్లో గవర్నమెంటు కాలేజీ ఉండాలన్న సంకల్పంతో 17 మెడికల్ కాలేజీలు పెట్టాం. ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు, బస్సులు ఎందుకు నడుపుతుంది. అలా చేయకపోతే ప్రైవేటు వాళ్లు ప్రజలను దోచుకుంటారు. ఇవి నడపకపోతే ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయాన్ని ప్రజలకు బాగా అర్థమయ్యేలా చెప్పాలి. మనం ఉన్నప్పుడే 2023-24లోనే కాలేజీలు అందుబాటులోకి వచ్చాయి. మరో రెండు కాలేజీలు క్లాసులకు అందుబాటులోకి తెచ్చాం. తద్వారా 800 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. పులివెందులోల 50 సీట్లు ఔఓఅ ఇస్తే.. వద్దని చంద్రబాబు లెటర్ రాశాడు. మన హయాంలోనే అవసరమైన నిధులకు ÷నాన్సియల్ టై అప్ చేశాం. అమరావతికి 50వేల ఎకరాలు సరిపోవని, మరో 50వేల ఎకరాలు సేకరిస్తున్నాడు. మొదటి 50 వేల ఎకరాలకే మౌలిక సదుపాయాలకోసం రూ.1లక్ష కోట్లు ఖర్చు అవుతుందని చంద్రబాబు చెప్పాడు. ఇప్పుడు కేవలం మౌలిక సదుపాయాలకే 2 లక్షల కోట్లు అవుతుందని చెప్తున్నారు. అలాంటి లక్షల మందికి, కోట్ల మందికి వైద్యం అందించి, చిరస్థాయిగా నిలబడే ఆస్తులైన మెడికల్ కాలేజీలను అప్పనంగా అమ్మేస్తున్నారు. ఐదేళ్లలో రూ.5వేల కోట్లు పెట్టలేరా?. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజల్లో చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది' అని నేతలను ఉద్దేశించి జగన్ అన్నారు.



# పిసి ఘోష్ కమిషన్‌పై విచారణ

**12వతేదీకి వాయిదా వేసిన హైకోర్టు**

**హైదరాబాద్,అక్టోబర్ 7(జై భీమ్ న్యూస్):**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా చేసుకొని చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు వచ్చే నెల 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా హైకోర్టు ఇప్పటికే ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకూడదని కేసీఆర్, హరీశ్ తమ పిటిషన్లలో వాదించారు. ఆ నివేదికను పూర్తిగా రాజకీయ ఉద్దేశ్యాలతో రూపొందించారని, దాని ఆధారంగా చర్యలు తీసుకోవడం చట్టపరంగా సరైంది కాదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైకోర్టు తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంగా ఆదేశించింది. కమిషన్ తరఫున లాయర్ నిరంజన్ రెడ్డి ఈ విచారణ సందర్భంగా కౌంటర్ అఫిడవిట్ సమర్పించకపోవడంపై క్షమాపణలు కోరారు. కొన్ని వివరాలు సేకరించడంలో ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమగ్రమైన కౌంటర్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆయన వివరణను అంగీకరించి, తదుపరి విచారణ తేదీని నిర్ణయించింది. ఇక ఇదే కేసులో మాజీ ముఖ్య కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై కూడా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. కమిషన్ నివేదికలో తమ పేర్లు ప్రస్తావించబడిన నేపథ్యంలో ప్రభుత్వం తమపై చర్యలు తీసుకోకుండా ఉండాలని వారు కోర్టును ఆశ్రయించారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సీబీఐకి పంపిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు, ఆ నివేదిక ఆధారంగా నేరుగా చర్యలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ తన స్వతంత్ర విచారణను చట్టపరమైన విధానాల ప్రకారం కొనసాగించవచ్చని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన తదుపరి విచారణ వచ్చే నెల 12న జరగనుంది. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ సీఎస్ జోషి, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్‌లపై ఎటువంటి చర్యలు తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై పొన్నం ప్రభాకర్ వ్యాఖ్య..

**మంద కృష్ణ మాదిగ ఆగ్రహం**

**మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రిని అవమానించారని మండిపాటు**

**మంత్రి వివేక్ ఆ వ్యాఖ్యలను ఖండించకపోగా సమర్థించినట్లు హావభావాలు ప్రదర్శించారని విమర్శ**

**సమస్య త్వరగా పరిష్కారం కావాలని కోరుకుంటున్నట్లు వెల్లడి**

**జై భీమ్ న్యూస్, హైదరాబాద్**

మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మరో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తీవ్రంగా స్పందించారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన లక్ష్మణ్‌ను పొన్నం ప్రభాకర్ "దున్నపోతు" అని సంబోధించడం దారుణమని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలను తోటి దళిత మంత్రి వివేక్ ఖండించకపోగా, సమర్థించినట్లు హావభావాలు ప్రదర్శించడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్లూరి లక్ష్మణ్ మీద పొన్నం చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, దళితులు, బలహీనవర్గాల మధ్య వివాదం పెరగడం మంచిది కాదనే ఉద్దేశంతో తాను వెంటనే టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫోన్ చేశానని తెలిపారు. ఈ సమస్య త్వరగా పరిష్కారం కావాలని చూస్తున్నామని అన్నారు. పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పే వరకు సమస్య పరిష్కారం కాదని ఆయన స్పష్టం చేశారు. అడ్లూరి లక్ష్మణ్ పరిధిలో ఉన్న మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమానికి అరగంట ముందుగా వెళ్లి లక్ష్మణ్ రాలేదని మాట్లాడటం ఏమిటని నిలదీశారు. ఆ శాఖలో పొన్నం, వివేక్ జోక్యం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ శాఖల్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యం చేసుకుంటే ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. పొన్నం అలాంటి వ్యాఖ్యలు చేసినప్పుడు వివేక్ వారించాల్సిందని అన్నారు. లక్ష్మణ్ ఆలస్యంగా వస్తే మేం ఉండలేమని వారు చెప్పారని, కానీ వారిని రమ్మన్నది ఎవరు, వెళ్లమన్నది ఎవరని మండిపడ్డారు. లక్ష్మణ్‌ను వివేక్ గతంలోనే అవమానించారని, తన తండ్రి కాకా 96వ జయంతి ఉత్సవాలకు ఆయనను ఆహ్వానించలేదని విమర్శించారు. తోటి మాల సోదరుడు తోటి మాదిగ మంత్రిని ఆహ్వానించకపోతే ఎలాగని ప్రశ్నించారు.

# హిమాచల్‌లో ఘోర ప్రమాదం..

**బస్సుపై విరిగిపడిన కొండచరియలు.. 18 మంది మృతి**

**హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో ప్రమాదం**

**ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు**

**కొనసాగుతున్న సహాయక చర్యలు**



**జై భీమ్ న్యూస్, హిమాచల్ ప్రదేశ్**

హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బిలాస్‌పూర్ జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో ఓ టూరిస్టు బస్సు ధ్వంసమై 18 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో దాదాపు 35 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీస్తున్నారు. హర్యానాలోని రోహ్‌తక్ నుంచి హిమాచల్ ప్రదేశ్‌లోని ఘుమర్విన్‌కు ప్రైవేటు బస్సు బయలుదేరింది. ఝండూతా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బలూఘాట్ ప్రాంతానికి చేరుకున్న సమయంలో ఈ దుర్ఘటన సంభవించింది. బస్సుపై కొండచరియలు విరిగిపడటంతో వాహనం పూర్తిగా శిథిలాల కింద చిక్కుకుపోయింది. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ ఛార్జీల పెంపు దారుణం

**ప్రజలపై భారం మోపడమేనన్న కెటిఆర్**

హైదరాబాద్,అక్టోబరు7 (జై భీమ్ న్యూస్): తెలంగాణలో ఆర్టీసీ బస్సు చార్జీల పెంపుపై రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రభుత్వ నిర్ణయంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల ఆర్థిక స్థితిని పట్టించుకోకుండా ప్రభుత్వం చార్జీలు పెంచడం అన్యాయం అని ఆయన విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోందని, కానీ అదే సమయంలో పురుషులు, విద్యార్థులపై అదనపు భారాన్ని మోపుతోందని కేటీఆర్ మండిపడ్డారు. ఇంట్లో ఒక మహిళ ఉచితంగా ప్రయాణం చేస్తే, కుటుంబంలోని మిగిలిన సభ్యులందరికీ రెండింతలు చార్జీలు కట్టాల్సి వస్తోంది. దీంతో ఒక కుటుంబానికి నెలకు కనీసం ఇరవై రూపాయల వరకు అదనపు భారం పడుతోంది. ఈ విషయం ఇప్పుడు ప్రతి తెలంగాణ కుటుంబానికీ అర్థమైందని ఆయన అన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే పథకం ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రారంభించినట్టు ప్రభుత్వం చెబుతుందేమో కానీ, వాస్తవానికి ఇది ఆర్థిక సమతుల్యతను దెబ్బతీసే నిర్ణయమని వ్యాఖ్యానించారు. ఆర్టీసీ ఇప్పటికే ఆర్థికంగా కష్టాల్లో ఉన్న సమయంలో ఈ విధంగా వసూళ్లను పెంచడం ప్రజలపై నేరుగా భారం మోపడం అవుతుందని ఆయన అన్నారు. ఆర్టీసీని బలోపేతం చేయాలనే ఉద్దేశం ఉన్నా, అది ప్రజల వెన్నుపైన భారం మోపడం ద్వారా సాధ్యం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తన ఆర్థిక లోటును పూడ్చుకునేందుకు ప్రయాణికులను బలితీసుకుంటోందని ఆయన ఆరోపించారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకోవడం మానేసి, ప్రచారపరమైన పథకాల పేరుతో బడ్జెట్ నష్టాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఇది ప్రజలతో మోసం చేయడమేనని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు కూడా ఈ అంశంపై ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, చార్జీల పెంపును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల జీవన వ్యయాలు ఇప్పటికే పెరిగిపోయాయని, ఇలాంటి చర్యలు సాధారణ కుటుంబాలపై మరింత భారం మోపుతాయని వారు పేర్కొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలతో ఆర్టీసీ చార్జీల పెంపు అంశం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చావిషయంగా మారింది.

# రైతుల కోసం ధర్నా చేస్తే కాంగ్రెస్ రాజ్యంలో కేసులు

**40 ఏండ్ల రాజకీయ చరిత్రలో ఏ నాడూ ధర్నా చేస్తే నాన్ బెయిలబుల్ కేసు కాలేదు**

**ప్రెస్‌మీట్ పెట్టినా... ధర్నా చేసినా... పార్టీ ఆఫీసుకొచ్చినా... పోలీసుల చక్రబంధమే.**

**ప్రజాపాలన కాదు కాంగ్రెస్ పోలీస్ పాలన**

**నోటీసులు, కేసులకు అదరం.. బెదరం**

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



జై భీమ్ న్యూస్ (హన్మకొండ)

రైతులకు యూరియా ఇవ్వడం లేదని, రైతుల పక్షాన యూరియా కొరతకు నిరసనగా..గత నెలలో హనుమకొండ చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా చేయగా... హనుమకొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన నోటీసులు అందించేందుకు ఎస్.ఐ సదానందం మంగళవారం రోజున బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయానికి రావడం జరిగింది. రైతుల పక్షాన పోరాడితే కేసులు పెట్టడం ఏంటని దాస్యం వినయ్ భాస్కర్ ప్రశ్నించారు. ఎన్ని నోటీసులు ఇచ్చిన, కేసులు పెట్టినా రైతుల పక్షాన, ప్రజల పక్షాన పోరాడుతాం అని తెలిపారు. ప్రశ్నిస్తే పోలీసులు కేసులు పెడుతాం... అరెస్ట్‌లు చేస్తామంటే ఆగేది లేదు, ప్రజల తరపున కొట్లాడేది ఆపేది లేదని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. రైతుల కోసం కొట్లాడితే... నాన్ బెయిలబుల్ కేసులు పెడితే భయపడబోము. కేసులు కొత్తకాదు. అరెస్ట్‌లు కొత్తకాదని అన్నారు. కే.సీ.ఆర్, కే.టీ.ఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజల తరపున ప్రశ్నించడం ఆపబోమని, కొట్లాట ఆపమని హెచ్చరించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు తప్పదు - సీపీ సజ్జనార్



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సోమవారం నగర పరిధిలోని మాదన్నపేట్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు వ్యవస్థ పనితీరు, పెండింగ్ కేసుల పరిష్కారం, నేరాల వివరాలను ఆయన సమీక్షించారు. తనిఖీ సందర్భంగా ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, స్టేషన్ రికార్డులు, క్రైమ్ ఫైళ్లను సజ్జనార్ స్వయంగా పరిశీలించారు. బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. తరువాత పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఆయన “పోలీసింగ్ అంటే కేవలం చట్ట అమలు చేయడం మాత్రమే కాదు. ప్రజల్లో నమ్మకం కలిగించే విధంగా సేవ చేయడం కూడా మన బాధ్యత” అని స్పష్టం చేశారు. పారదర్శకత, క్రమశిక్షణ, ప్రజలతో సత్సంబంధాలు పోలీసు వ్యవస్థ ప్రతిష్ఠను పెంచుతాయని తెలిపారు. సుదీర్ఘ విరామం తర్వాత యూనిఫాం ధరించి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్ తన ప్రత్యేక శైలిని మరోసారి ప్రదర్శిస్తున్నారు. గత నాలుగేళ్లుగా టీఎస్ఆర్టీసీ ఎండీగా సేవలందించిన ఆయన, ఇప్పుడు పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే చట్టాన్ని అతిక్రమించే వారిపై ఉక్కుపాదం మోపే దిశగా కఠిన చర్యలు ప్రారంభించారు. తాజాగా డ్రంక్ అండ్ డ్రైవ్ ఘటనలపై ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. “మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ఎలాంటి సడలింపు ఉండదు. నిబంధనలు ఉల్లంఘిస్తే జైల్లో ఊచలు లెక్కపెట్టాల్సిందే,” అని సజ్జనార్ స్పష్టం చేశారు.

## అండర్ 17 హ్యాండ్ బాల్ నేషనల్ లో విజయం సాధించిన పైడిపల్లి విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

**విద్యార్థి, విద్యార్థినీలకు స్పోర్ట్స్ మెటీరియల్ అంతా నా సొంత నిధులతో ఇస్తానని హామీ ఇచ్చారు.**

**స్పోర్ట్స్ తో పాటు చదువులో కూడా రాణించాలని విద్యార్థి విద్యార్థినీలకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే నాగరాజు**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 26 నుంచి 29 వరకు హైదరాబాద్ నిజాం కళాశాలలో జరిగిన అండర్ 17వ హెచ్ఎఫ్ఐ మినీ హ్యాండ్ బాల్ నేషనల్ ఛాంపియన్ షిప్ ఫర్ బాల, బాలికల పోటీలో ప్రధాన స్థానం సాధించిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి విద్యార్థినీలు బోనాల హాని, జన్ను జయశ్రీ, జంగా నేహన్ నేడు గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు విద్యార్థి విద్యార్థినీలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ పిల్లలకు కావలసిన స్పోర్ట్స్ మెటీరియల్ అంతా నా సొంత నిధులతో ఇస్తానని హామీ ఇచ్చి మరింత మెరుగైన ఫలితాలు వచ్చే విధంగా పిల్లల కష్టపడాలని అలాగే చదువులో కూడా వెనుకకు పోకుండా చదువుతో పాటు క్రీడలను కూడా సమఉజ్జిగా ఫలితాలు సాధించాలని విద్యార్థి, విద్యార్థినీలకు ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు. అలాగే ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన కోచ్ లు ఇట్యాల శ్రీనివాస్, జంగిలి శ్రీ వర్షా, అంజజేశ్వరీని, విద్యార్థినీల తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను శిభారాణి అనిల్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు జన్ను సుధాకర్, బాలరాజు, రవికుమార్, చింతం పురుషోత్తంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న

కాజీపేట జై భీమ్ న్యూస్

కాజీపేట్ జంక్షన్ వద్ద రహదారిపై ఏర్పడిన పెద్ద గుంటను పూడ్చి, వాహన రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ విభాగం ముందడుగు వేసింది. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఈ పనులను కాజీపేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పిట్ట వెంకన్న పర్యవేక్షణలో పూర్తిచేశారు. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న వెంటనే, ఇన్‌స్పెక్టర్ పిట్ట వెంకన్న సిబ్బందితో కలిసి స్వయంగా వెళ్లి గుంట పూడ్చే పనులు నిర్వహించారు. రోడ్డు మార్గం సాఫీగా ఉండడంతో వాహన రాకపోకలు ఇబ్బందుల్లేకుండా కొనసాగుతున్నాయి. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా కాజీపేట్ ప్రాంతంలో ఇలాంటి చిన్నచిన్న లోపాలను సకాలంలో గుర్తించి పరిష్కరిస్తామని ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపారు. అలాగే ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ జినో సైడ్ హత్యాకాండ దురాక్రమణ దాడులను ఖండించండి




జై భీమ్ న్యూస్ ( వరంగల్ )

వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో నిరసన తెలిపిన న్యూ డెమోక్రసీ పాలస్తీనా ప్రజలపై జినోసైడ్ హత్యాకాండకు పాల్పడుతూ ఇజ్రాయిల్ జరుపుతున్న దురాక్రమణ దాడులు నేటికీ రెండు సంవత్సరాల అవుతున్న సందర్భంగా ఈరోజు సిపిఐ , ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ నిరసన కార్యక్రమాలు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఆ పార్టీ నాయకులు వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ధర్నా చేశారు. ఇందులో పాల్గొన్న న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇజ్రాయిల్ అమెరికా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి న్యూడెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత మధ్య ఆసియా లో తమ ఆధిపత్యం నిలుపుకోవడానికి అమెరికా బ్రిటన్ సామ్రాజ్యవాద దేశాలు పాలస్తీనా భూభాగంపై 1948వ సంవత్సరంలో కృత్రిమంగా ఇజ్రాయిల్ దేశాన్ని ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. ఇజ్రాయిల్ పాలకులు నాటి నుండి నేటి వరకు పాలస్తీనా దేశ భూభాగాన్ని ఆక్రమిస్తూ ప్రజలను ఊచకోత, కోస్తున్నదని ఈ దుశ్చర్యకు అమెరికా బ్రిటన్ సామ్రాజ్యవాదుల అండ ఉందని ఆయన విమర్శించారు. ఐక్యరాజ్యసమితిలో ఉన్న సభ్య దేశాలుగా ఉన్న 145 దేశాలు , పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తిస్తున్నామని ప్రకటించినప్పటికీ ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో అమెరికా వ్యతిరేకించిందని ఆయన అన్నారు.గత రెండు సంవత్సరాలుగా పాలస్తీనా లోని గాజా తదితర ప్రాంతాలపై ప్రజలపై ఇజ్రాయిల్ ప్రభుత్వం చేస్తున్న మారణకాండ లో దాదాపు 66 వేల ప్రజలు హత్యకు గురయ్యారని రెండు లక్షల మంది, క్షతగాత్రులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం పాలస్తీనా ప్రజలకు ఆహారం అందకుండా చేయడం వల్ల వందలాది మంది ఆకలితో చనిపోతున్నారన్నారు.ప్రపంచం లోని వివిధ దేశాల ప్రజలు స్వచ్ఛంద సంస్థలు వారికి ఆహారం ఔషధ, ఇతర సామాగ్రిని అందించేందుకు సముద్ర మార్గం ద్వారా వస్తున్న నౌకలను ఇజ్రాయిల్ ప్రభుత్వం ఆపివేసిందని దాదాపు 500 మంది స్వచ్ఛంద, సంస్థల కార్యకర్తలను నిర్బంధించిందన్నారు.ఇజ్రాయిల్ అమెరికా ప్రభుత్వాలు చేస్తున్న ఈ దుర్మార్గాన్ని ఖండించాలని వారికి అండగా నిలవాలని, ప్రజలు ప్రజా స్వామిక వాదులను కోరారు.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ జిల్లా, అధికార ప్రతినిధి గంగుల దయాకర్ మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు ఏ.ఐ.కే.ఎం.ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మెడ సాంబయ్య జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి పి.డి.ఎస్.యూ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, బన్న నర్సింగం బండి కుమార్, అయిత యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీపై సంతకాల సేకరణ





జై భీమ్ న్యూస్ (హన్మకొండ)

ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ ప్రభుత్వం,బీజేపీ కనుసన్నల్లో నడుస్తున్న ఈసీ తీరుపై రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ రోజు ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమం కాజీపేట చౌరస్తాలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పాల్గొన్నారు. ఓటు చోరీ ఆపాలని కేంద్రానికి సంతకం చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.ఓటు చోరీ పై బూత్ స్థాయి డివిజన్ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి సంతకాలని సేకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడం అని అన్నారు. బీజేపీ,బి.ఆర్.ఎస్ పార్టీలు గతంలో ఓట్లను అపహరించాయని,శాసన సభ ఎన్నికల్లో,పార్లమెంట్ ఎన్నికల్లో వ్యత్యాసం ఉందని చెప్పారు.ప్రజలందరు మాకెందుకు అనుకుంటే బిజెపి ప్రభుత్వం ఈసీ తో కలిసి మన ఓట్లను చోరీ చేస్తున్నదని గుర్తు చేశారు.గడిచిన చాలా కాలంగా రాహుల్ గాంధీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాల్పడిన ఓట్ల చోరీపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేస్తూ,మతపరమైన రాజకీయాలకు పాల్పడుతు,ఆర్థిక సంక్షోభంలో దేశం ఉన్నప్పటికీ వారికి అధికార బదలాయింపు ఉంటుందని మండిపడ్డారు.రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటంలో కేంద్ర ప్రభుత్వం,ఈసీ సరైన సమాధానం చెప్పలేదు మండిపడ్డారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మోసం చేస్తున్న బీజేపీ తీరును ప్రజలు ఖండిస్తున్నారు. ఓటు చోరీలు, ఈసీ పాక్షిక వైఖరికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ స్వరం కలిపి పోరాటం చేయాలి. ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగాలి. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలో బీజేపీ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణిచివేయాలని చూస్తోంది.

## మణప్పురం ఫైనాన్స్ మేనేజర్‌ను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

మహబూబాబాద్ జై భీమ్ న్యూస్

మహబూబాబాద్ టౌన్ పరిధిలో మోసం చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వివరాలను టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే ం మహబూబాబాద్‌లోని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్ వద్దకు నిందితుడు బానోత్ కళ్యాణ్ అనే వ్యక్తి వచ్చి, తన బంగారం వేరే బ్యాంకులో తాకట్టులో ఉందని, అక్కడ అధిక వడ్డీ కడుతున్నందున ఆ బంగారాన్ని విడిపించి మణప్పురం ఫైనాన్స్‌లో మార్టిగేజ్ చేసుకోవాలని తెలిపాడు. నిందితుని మాటలు నమ్మి బ్రాంచ్ మేనేజర్ మార్టిగేజ్ ప్రక్రియ కోసం కావలసిన మొత్తం రూ.6,22,000/-ను నిందితుడి ఖాతాకు బదిలీ చేశారు. అయితే ఆ డబ్బుతో నిందితుడు బంగారం విడిపించకుండా తన స్వంత అవసరాలకు వినియోగించి ఫైనాన్స్ సంస్థను మోసం చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి, గతంలో ఎఇఒగా పనిచేసి సస్పెండ్ అయిన బానోత్ కళ్యాణ్ అనే నిందితుడిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు అని ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# నిషేధిత మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి వరంగల్ సీ.పీ ఎదుట లొంగుబాటు






**జై భీమ్ న్యూస్ (వరంగల్ )**

నిషేదిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి,సౌత్ బస్తర్,డివిజనల్ కమిటీ సభ్యుడు, దండాకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ కి చెందిన మంద రూబెన్, అలియాస్ కన్నన్న, అలియాస్ మంగన్న, అలియాస్ సురేష్(67) వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఎదుట మంగళవారం లొంగిపోయాడు. ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలు వెల్లడిస్తూ హన్మకొండ జిల్లా,హసన్ పర్తి మండలం,వంగపాడు గ్రామానికి చెందిన మంద రూబెన్, అలియాస్ కన్నన్న, అలియాస్ మంగన్న, అలియాస్ సురేష్ 1979 సంవత్సరంలో కాజీపేటలోని ఆర్. ఈ.సిలో హాస్టల్ మెస్ విభాగంలో పనిచేస్తున్న సమయంలో రాడికల్స్ యూనియన్స్ నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలకు ఆకర్షితుడై మావోయిస్టు పార్టీమాజీ ప్రధాన కార్యదర్శి,ఒక్కప్పటి ఆర్.ఈ.సి పూర్వ విద్యార్థి నంబాల కేశవరావు పిలుపు నందుకొని మావోయిస్టు పార్టీ లో చేరి అజ్ఞతంలోని వెళ్ళిపోయాడు. 1981సంవత్సరం నుండి 1986 వరకు నేషనల్ పార్క్ దళ కమాండర్ లంక పాపిరెడ్డి నాయకత్వం దళ సభ్యుడుగా కుంట, బస్తర్ ప్రాంతాల్లో పనిచేసాడు. 1987లో మావోయిస్టు పార్టీ నాయకత్వం రూబెన్ ను ఏరియా కమిటీ సభ్యుడిగా అప్పగించడం జరిగింది. 1991లో అనారోగ్యం కారణంగా చికిత్స కోసం కొత్తగుడెం కు వెళుతున్న సమయంలో చత్తీస్గఢ్ పోలీసులు అరెస్ట్ చేసి జగదల్పూర్ జైలు తరలించగా,ఒక సంవత్సరం అనంతరం రూబెన్ మరో ముగ్గురు ఖైదీలతో కలసి జైలు నుండి తప్పించుకున్నాడు. 1992 లో జైలు తప్పించుకున్న రూబెన్ తిరిగి మావోయిస్టు పార్టీ లో కలిసి ఏరియా కమిటీ సభ్యుడిగా కుంట, అబుజ్ మడ్ ప్రాంతాల్లో 1999 వరకు పనిచేసాడు. ఇదే సంవత్సరంలో సెంట్రల్ కమిటీ సభ్యుడు రావుల శ్రీనివాస్ అలియాస్ రామన్న,గోపన్న నేతృత్వంలో బీజాపూర్ జిల్లా, గుండ్రాయి గ్రామానికి చెందిన పొడియం భీమే తో రూబెన్ కు వివాహం జరిపించారు. 2005 సంవత్సరం డివిజన్ కమిటీ సభ్యుడి పనిచేస్తున్న సమయంలో అనారోగ్యం కారణంగా పార్టీ ఆదేశాలతో రూబెన్ గుండ్రాయి గ్రామంలోనే భార్య, పిల్లలతో నివాసం వుంటూ, కోళ్లు, గొర్రెలు ఫారాలు నిర్వహిస్తూనే స్థానిక గ్రామ కమిటీలతో కలసి చురుకుగా పని చేసే వాడు. ఇదే సమయంలో మావోయిస్టు పార్టీ నాయకులతో పాటు దళ సభ్యులకు షెల్టర్, భోజన వసతులను కల్పిస్తూనే పోలీసుల కదలికలను గమనిస్తూ మావోయిస్టులకు సమాచారం అందిస్తూ మావోయిస్టు పని చ చేసేవాడు. అనారోగ్యం బాధపడుతున్న రూబెన్, ఉద్యమంలో పాల్గోడంలో శరీరం సహకరించకపోవడం.ముఖ్యంగా మావోయిస్టు సిద్దాంతాలకు కాలం చెల్లిపోవడం, ప్రజలకు మావోయిస్టులపై వ్యతిరేకత రావడంతో పాటు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పురావాస పథకాల ద్వారా ప్రశాంతవంతమైన వాతావరణంలో తన కుటుంబ సభ్యులతో జీవించాలని, నిర్ణయించుకొని పోలీసుల ఎదుట రూబెన్ లొంగిపోవడం జరిగిందని సీపీ తెలియజేశారు.

**రూబెన్ పాల్పడిన నేరాల వివరాలు**

కుంట దళ సభ్యుడిగా పనిచేసే సమయంలో పెద్ద కెడు వాల్,పండోడు,పిడిమాల్,బండారిపాడు గ్రామాలకు చెందిన గ్రామస్తులను దళ సభ్యులతో కలసి హత్యలు చేయడంతో పాటు,ఎలమకొందా గ్రామ సర్పంచ్ ను హత్య చేసిన సంఘటనల్లో నిందితుడు. 1988లో గొల్లపల్లి-మారాయి గూడ మార్గం లో పోలీసుల కాన్వాయి పై మావోయిస్టుల కలసి 20 మంది సి.ఆర్.పై.ఎఫ్ పోలీసులను దారుణంగా హత్య చేసి వారి ఆయుధాలను పట్టుకొని పోయిన సంఘటనలో నిందితుడు. 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడు గోపన్నతో కలసి తుర్లపాడు పోలీస్ స్టేషన్ పై దాడి చేసిన ఘటన లో రూబెన్ నిందితుడు.రూబెన్ పై 8లక్షల రూపాయల రివార్డ్ వుందని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద






**జై భీమ్ న్యూస్ ( వరంగల్ )**

స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ కేంద్ర ఏర్పాట్లను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి లతో కలసి ఏనుమామూలుగా మార్కెట్ యార్డులో వరంగల్ జిల్లాలోని 11 మండలాలకు సంబందించిన జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను, క్షేత్రస్థాయిలో పరిశీలించి పటిష్టంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ లోని గోడౌన్ నెంబర్ 17ఏ, 17బి, 17సి, 17డి గదులను కలెక్టర్ పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లకు గాను గదుల విస్తీర్ణాన్ని పరిశీలించారు. పోలింగ్ అనంతరం జిల్లాలోని 11 మండలాల బ్యాలెట్ బాక్స్ లను భద్రపర్చడానికి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లు పక్కపక్కనే ఉండేలా చూడాలన్నారు. ప్రతి కౌంటింగ్ హాల్లో మండలానికి సుమారుగా 14 టేబుళ్లు చొప్పున 11 మండలాలకు కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేయాలని, ఏ విధంగా అమరిస్తే సౌకర్యంగా ఉంటుందో పక్కా ప్రణాళిక చేయాలన్నారు.కౌంటింగ్ లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను అధికారులు సమీక్షించుకోవాలని, కౌంటింగ్ కొరకు కౌంటింగ్ సిబ్బంది, ఎజెంట్స్, ప్రేవేశం, బయటకు వెళ్లేదారి వేర్వేరుగా బ్యారిగేట్లతో ఉండాలని, అదే విదంగా ఎన్నికల భద్రత, విద్యుత్, వి.ఐ.పి పార్కింగ్, పోలింగ్ ఏజెంట్లుకు కావాల్సిన నీటి, టాయిలెట్స్ సౌకర్యం, పార్కింగ్ లలో ఏటువంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల , ప్రాంతాలలో భద్రత అత్యంత కట్టుదిట్టంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల సామగ్రి గది, కమ్యూనికేషన్ గది, అబ్జార్వర్ల గది ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించారు.అవసరమైన మరమ్మత్తులు, సరిపడా లైటింగ్, కావలసిన వసతులతో పటిష్టమైన ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ కల్పన, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, హౌసింగ్ పిడి గణపతి,తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా లోక్ సంస్థ ఫార్మా స్యూటికల్ సైంటిస్ట్ అవార్డుకు ఎంపికైన ఆచార్య డా.వై నరసింహారెడ్డి

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్) :**

కాకతీయ విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ఆచార్యులు ప్రొఫెసర్ వై. నరసింహ రెడ్డి , న్యూఢిల్లీ లోని “ఫార్మ్ లోక్” సంస్థ నుండి “ప్రొఫెసర్ అంబికా నందన్ మిశ్రా మెమోరియల్ బెస్ట్ ఫార్మస్యూటికల్ సైంటిస్ట్ అవార్డు %-% 2025” కు ఎంపికయ్యారు. ఈ అవార్డును న్యూఢిల్లీ లో అక్టోబర్ 5వ తేదీన ఆదివారం నిర్వహించిన “నేషనల్ ఫార్మ సమ్మిట్ %-% 2025” కార్యక్రమంలో ప్రకటించడంతో పాటు, ప్రొఫెసర్ నరసింహ రెడ్డికి అందజేశారు. ఈ పురస్కారాన్ని పొందిన సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య నరసింహ రెడ్డి ని హృదయపూర్వకంగా అభినందించారు.




# ఈ.వీ.ఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా








**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సుకు కేయూ తెలుగు శాఖ బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. చిర్ర రాజు గౌడ్






**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షుడు సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డా,, చిర్ర రాజు గౌడ్ తమిళనాడు రాష్ట్రంలోని మదురై కామరాజు విశ్వవిద్యాలయం నుండి” విశ్వర్షి వాసిలి వాఙ్మయం -దృక్పథాల -ఆవిష్కరణ “అనే అంతర్జాతీయ సదస్సులో పత్ర సమర్పణ చేయడానికి ఆహ్వానం అందింది, ఈ సదస్సులో “అక్షరాన్ని ఆవాహన చేసుకుంటున్న కవి “ వాసిలి “ అనే అంశం పై పత్ర సమర్పణ చేయనున్నారు. ఈ అంతర్జాతీయ సదస్సు ఈనెల అక్టోబర్ 9 .10, 11 మూడు రోజుల్లో మాధురై లో జరుగుతుందని డా.చిర్ర రాజు గౌడ్ తెలియజేశారు.

# స్నేహం కోసం ఎక్కడికైనా : వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జై భీమ్ న్యూస్**





వర్షంలో బండిపై ప్రయాణించి జూలూరుపాడు చేరుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, తన స్నేహితుడు ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలానికి చెందిన ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి సోమవారం గుండెపోటుతో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు మంగళవారం జూలూరుపాడు చేరుకుని, వారి భౌతిక దేహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు విష్ణుమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మాట్లాడుతూ %-% విష్ణుమూర్తి నా స్నేహితుడు, విధి నిర్వాహణలో ప్రజల మన్ననలు పొందిన నిజాయితీ గల అధికారి. ఆయన మరణం పోలీస్ శాఖకు, సమాజానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, కాంగ్రెస్ నాయకులు మన్నే బాబు రావు, హన్మకొండ జిల్లా జేబిఎం ఛైర్మన్ జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, అలాగే పోలీస్ అధికారులు, విశ్రాంత ఉద్యోగులు, పోలీస్ సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఏసీపీ విష్ణుమూర్తికి నివాళులర్పించారు.

# ఎన్నికల నిర్వహణకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్ల పరిశీలన**

**పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**మోడల్ ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన**

**రాయపర్తి వద్ద గల చెక్పోస్ట్ ను పరిశీలించిన కలెక్టర్**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పక్కడ్బందీ ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట,రాయపర్తి మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను, జనరల్ అబ్జార్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షించారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ జరగాలని, భద్రతాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ర్యాంపులు, దివ్యాంగులు వృద్ధుల కోసం అవసరమైన సదుపాయాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఓటర్ సురక్షిత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించచుకొనేలా వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, ఇష్టపడి చదివి భావి భారత పౌరులుగా కావాలని ఆకాంక్షించారు.మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం మిక్స్ వెజిటేబుల్ కర్రీ వడ్డించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లును ఆదేశించారు. వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో,అదేవిధంగా రాయపర్తి రైతు వేదిక ప్రక్కన నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్ధన్నపేట మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ఇళ్ల లబ్ధిదారు నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని కలెక్టర్ పరిశీలించి షాబాషా దంపతులను అభినందించి త్వరగా గృహప్రవేశం చేయాలని కోరారు. అనంతరం రాయపర్తి మండలం వరంగల్ జిల్లా సరిహద్దులో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, హౌసింగ్ పీడీ గణపతి, డి.బి.సి.డి.వో పుష్పలత,నోడల్ అధికారులు,తాసిల్దారులు, ఎంపీడీవోలు,తదితరులు ఉన్నారు.

# స్మృతి వనం గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్ పోస్టర్‌ను అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆవిష్కరణ

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఈ రోజు "స్మృతి వనం గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌ను కేర్ అండ్ క్యూర్ సంస్థ ఆధ్వర్యంలో, ఆ సంస్థ వ్యవస్థాపకుడు, గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా.ఆచార్య రవి కుమార్ వెల్దండి రూపొందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ (జి.డబ్ల్యూ.ఎం.సి) పరిధిలో విస్తృతంగా పచ్చదనాన్ని పెంపొందించడం మరియు పర్యావరణ సమతుల్యతను స్థాపించడం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల సహకారం కూడా అత్యవసరమని ఆయన అన్నారు. "మీ మొక్కతో వరంగల్ భవిష్యత్తు" అనే నినాదంతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ద్వారా పౌరుల్లో పర్యావరణ అవగాహనను పెంపొందించి, భవిష్యత్తు తరాల కోసం హరిత భవిష్యత్తు నిర్మించడమే లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా డా. ఆచార్య రవి కుమార్ వెలుదండి మాట్లాడుతూ, "ఒక మొక్కను నాటడం అంటే ఒక ప్రాణాన్ని సృష్టించడం. ప్రతి పౌరుడు హరిత వరంగల్ నిర్మాణంలో భాగస్వామి కావాలి," అని పిలుపునిచ్చారు.ప్రాజెక్ట్‌లో భాగంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో 'స్మృతి వనాలు' ఏర్పాటు చేయబడతాయి. వీటిలో ప్రజలు తమ కీర్తిశేషుల జ్ఞాపకార్థం మొక్కలు నాటే అవకాశం కల్పించబడుతుంది.ప్రాజెక్ట్ నిర్వాహకులు ప్రజలందరినీ తమ వంతు పాత్రగా ప్రతి ఇంటి వద్ద కనీసం ఐదు మొక్కలు నాటాలని, ఈ తరం, రానున్న తరాలకు పచ్చదన వారసత్వాన్ని అందించాలని కోరుకున్నారు.



# ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి కన్నుమూత





**తీవ్ర శోకం వ్యక్తం చేసిన మాల మహానాడు నాయకులు**

**జై భీమ్ న్యూస్, గ్రేటర్ వరంగల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలానికి చెందిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) సబ్బతి విష్ణుమూర్తి గుండెపోటుతో సోమవారం అనూహ్యంగా కన్నుమూయడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదం వ్యక్తమవుతోంది. ప్రజాహితాన్ని ప్రథమ ధ్యేయంగా తీసుకుని నిజాయితీతో సేవలందించిన విష్ణుమూర్తి మరణం పోలీస్ శాఖకే కాకుండా దళిత సమాజానికి కూడా పెద్ద లోటుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ కాందారి, గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షులు వెంకటేశ్వరరావు చందర్ లు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ – సబ్బతి విష్ణుమూర్తి చిన్నతనం నుంచే క్రమశిక్షణ, సమాజపట్ల ప్రేమ, మరియు సేవాభావం కలిగిన వ్యక్తి. పోలీస్ శాఖలోకి చేరిన తర్వాత తన సూటి నిబద్ధత, కఠినమైన విధి నిర్వాహణతో అందరి మన్ననలు పొందారు. విధుల్లో ఎప్పుడూ నిబద్ధతతో వ్యవహరించిన ఆయన దళిత సమాజానికి గర్వకారణం. ఆయన మరణం ఊహించని దురదృష్టకర సంఘటన అని పేర్కొన్నారు. విష్ణుమూర్తి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి పనిచేశారని, తన పరిధిలోని పేదల కష్టాలను స్వంత బాధగా తీసుకుని సాయం అందించేవారని వారు గుర్తుచేశారు. ఇంత మానవతా విలువలు కలిగిన అధికారి అరుదుగా కనిపిస్తారు. ఆయనతో వ్యక్తిగతంగా ఉన్న అనుబంధం మరువలేనిది. కుటుంబ సభ్యులకు ఈ సమయంలో దేవుడు ధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నాంఅని తెలిపారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు, అనుచరులు, స్థానిక ప్రజలు కూడా విష్ణుమూర్తి కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొల్లు శంకర్, ఆశాయెల్ మరుసకట్ల, బండి రజిని కుమార్, తదితరులు హాజరయ్యారు.

## కే.యూ లో ఆర్.టి.ఐ చట్టంపై అవగాహన కార్యక్రమం



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో జరిగిన "ఆర్.టి.ఐ. (సమాచార హక్కు చట్టం) పై అవగాహన" కార్యక్రమంలో జూమ్ వేదిక ద్వారా ఆన్లైన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఉన్నత విద్యామండలి ఆర్.టి.ఐ. అవగాహనా వారోత్సవాల సందర్భంగా నిర్వహించింది. చైర్మన్ ఆచార్య బాలకిష్టా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, వివిధ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, రిజిస్ట్రార్లు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు పాల్గొన్నారు. అలాగే, కాకతీయ యూనివర్సిటీకి చెందిన విభాగాధిపతులు, ప్రిన్సిపాళ్లు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, ఇతర అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కే.యూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలుగా మరో రెండు ఏండ్లు పొడిగింపుగా డా. సి.హెచ్ రాధికా



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలిగా డా. సి.హేచ్.రాధికను మరో రెండేళ్ల కాలానికి కొనసాగిస్తూ వైస్‌చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులను జారీ చేశారు. డా. రాధిక ను సందర్భంగా పలువురు బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, హర్షిస్తూ, స్వాగతిస్తూ డా.రాధికకు అభినందనలు తెలిపారు.

## కే.యూలో కొమరం భీమ్ వర్ధంతి



**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

నేటి తరానికి స్ఫూర్తిప్రదాత కొమరం భీమ్" అని కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. కొమరం భీమ్ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఆధ్వర్యంలో,జంతు శాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో "ఆదివాసీ లెజెండ్ కొమరం భీమ్ వర్ధంతి" సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆచార్య ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ "ఆదివాసీల ఆత్మగౌరవం, జీవనాధికారాల కోసం కొమరం భీమ్ పోరాటం చేశారు. 'జల్, జంగల్, జమీన్' నినాదంతో ప్రజల్లో చైతన్యం కలిగించిన వ్యక్తి. ఈయన జీవితం యువతకు మార్గదర్శకం. యువత విద్యపై దృష్టి పెట్టడంతో పాటు హక్కుల కోసం నిలబడాలని పిలుపునిచ్చారు," అన్నారు. అలాగే, "ఏటూరు నాగారం వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నత విద్యకు అవకాశం కల్పించేందుకు కాకతీయ విశ్వవిద్యాలయం విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అనుమతులు కోరతాం," అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వై. వెంకయ్య, ఆచార్య మామిడాల ఇస్తారి, డా.పుల్లా శ్రీనివాస్, హైకోర్టు న్యాయవాది ఆరోం పాపారావు, పొద కృష్ణప్రసాద్, గొప్పా సన్నారావు, సువర్ణపక సమ్మయ్య, వాసం ఆనంద్, గొప్ప వీరయ్య తదితరులు పాల్గొన్నారు. కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆచార్య అర్జున్ రావును సన్మానించిన కే.యూ వి.సి

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**



తెలంగాణ రాష్ట్ర పురావస్తు,సంగ్రహాలయాల (ఆర్కియాలజీ అండ్ మ్యూజియంస్) సంచాలకులుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆచార్య అర్జున్ రావు , కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైస్‌చాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి, ఆచార్య అర్జున్ రావు ని శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందించి అభినందనలు తెలిపారు.

# కౌమారదశ నుంచే హెచ్ఐవిపై అవగాహన అవసరం : డాక్టర్ టాంజిన్ డైకిడ్






### డిప్యూటీ డైరెక్టర్ జనరల్, జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ

**వరంగల్ జై భీమ్ న్యూస్**

కౌమార దశ నుంచే యువతకు హెచ్ఐవి గురించి పూర్తి అవగాహన ఉండాలి. ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో ప్రజల్లో హెచ్ఐవి సంబంధిత అంశాలపై అవగాహన కల్పించాలి" అని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టాంజిన్ డైకిడ్ అన్నారు. మంగళవారం ఆమె జాతీయ స్ట్రాటజిక్ ఇన్ఫర్మేషన్ కన్సల్టెంట్ రాజీవ్ తివారితో కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాల అమలు తీరును వివిధ స్థాయిలలో పరిశీలించారు.

**విద్యార్థుల్లో అవగాహనపై దృష్టి..**

ముందుగా కడిపికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులతో సమావేశమై, హెచ్ఐవి పై వారికి ఉన్న అవగాహనను పరిశీలించారు. ఇటీవల జరిగిన రీజినల్ క్విజ్ పోటీలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థిని దీక్షను అభినందించారు. డాక్టర్ టాంజిన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనకు దగ్గరగా ఉన్న ఐదుగురికి హెచ్ఐవి పై అవగాహన కల్పించాలి. ఆ ఐదుగురు మరి ఐదుగురికి తెలియజేయాలి. ఈ చైన్ కొనసాగితే సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాచారం చేరుతుంది, అన్నారు. అలాగే, హెచ్ఐవి వ్యాప్తి ప్రధానంగా నాలుగు మార్గాల్లోనే జరుగుతుందని ఆమె వివరించారు. అపరిచితులతో రక్షణ లేకుండా లైంగిక సంబంధం, కలుషిత సూదులు లేదా సిరంజీలు వాడటం, కలుషిత రక్తాన్ని ఎక్కించడం, హెచ్ఐవి ఉన్న తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు వ్యాప్తి. పై అంశాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు.

**ఆరోగ్య కేంద్రాల సందర్శన..**

తదుపరి ఆమె కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, గర్భిణీ స్త్రీలకు నిర్వహించే హెచ్ఐవి టెస్టులు, కౌన్సిలింగ్, టెస్టింగ్ కిట్ల లభ్యత, ల్యాబ్ సదుపాయాలను పరిశీలించారు. ఏఎన్ఎంలు, ఆశా సిబ్బందితో మాట్లాడుతూ ౹ గర్భిణీ స్త్రీ హెచ్ఐవి పాజిటివ్ గా తేలినపుడు తల్లి నుండి బిడ్డకు వ్యాప్తి చెందకుండా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆ తరువాత హనుమకొండ టీబీ ఆసుపత్రిలోని సంపూర్ణ సురక్ష కేంద్రంను సందర్శించి, సమగ్ర ఆరోగ్య శిబిరాలు, బీపీ, షుగర్, టీబీ, హెపటైటిస్, సుఖవ్యాధులు, హెచ్ఐవి వంటి వ్యాధుల నిర్ధారణ, టెస్టింగ్ మరియు ఫాలోఅప్ విధానాలను పరిశీలించారు.

**ఎంజీఎం ఆసుపత్రి సందర్శన..**

తదుపరి ఎంజీఎం ఆసుపత్రిలోని ఏఆర్టీ సెంటర్, ఐసిటిసి, వైరల్ లోడ్ టెస్టింగ్ ల్యాబ్, కౌన్సిలింగ్ కేంద్రం, మైత్రి ట్రాన్స్ క్లినిక్ లను సందర్శించి, వైద్యులు, టెక్నీషియన్లు, కౌన్సిలర్లతో మాట్లాడారు. వారు అందిస్తున్న టెస్టింగ్, చికిత్స, ఫాలోఅప్ సేవలపై సమగ్ర సమాచారం సేకరించారు.

**జిల్లా కలెక్టర్‌తో భేటీ...**

తరువాత డాక్టర్ టాంజిన్ డైకిడ్ బృందం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ని కలిసి, జిల్లా పరిధిలో చేపడుతున్న ఎయిడ్స్ నియంత్రణ చర్యలు, పాఠశాల అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య కేంద్రాల సందర్శన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్లెం అప్పయ్య (డిఎంహెచ్ఓ హనుమకొండ), డాక్టర్ బి. సాంబశివరావు (డిఎంహెచ్ఓ వరంగల్), డాక్టర్ కిషోర్ కుమార్ (ఎంజీఎం సూపరింటెండెంట్), డాక్టర్ మదన్ మోహన్ రావు (అడిషనల్ డిఎంహెచ్ఓ), డాక్టర్ రవికుమార్, డాక్టర్ శిల్ప, డాక్టర్ అనురాధ, కె. ప్రసాద్, శ్రీ ఎం. రమేష్, మధుసూదన్, కే. హరిత, డాక్టర్ సి. హెచ్. సూర్య ప్రకాష్, డాక్టర్ రామ్ మనోహర్ రావు, డాక్టర్ మోహన్ సింగ్, స్వప్న మాధురి, డెమో వి. అశోక్ రెడ్డి, రామకృష్ణ, కమలాకర్, లైలా, ఇక్బాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి





**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. వాల్మీకి నివాళులు అర్పించిన వారిలో డీసీపీలు,అదనపు డీసీపీ లు, ఏసీపీలు, ఆర్.ఐ లు, ఇన్స్ స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ యూపీఎస్ అనంతసాగర్ పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, డైరీల పంపిణీ



**హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండలంలోని ఎంపీ యూపీఎస్ అనంతసాగర్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు, డైరీలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యా శాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎల్లాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంపత్ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు, డైరీలను అందజేశారు. ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు ౹ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టు భావం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యం కలిగి ఉంటాయని, విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరిచేలా ప్రతి విద్యార్థి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సీఆర్పీ రాజ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియంత్రణ పై అవగాహన సదస్సు

### పాల్గొన్న 300 మంది ఆటో డ్రైవర్లు

**పలుసూచనలు చేసిన ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ**



**జై భీమ్ న్యూస్, వరంగల్**

వరంగల్ నగరంలోని వెంకటేశ్వర గార్డెన్ వద్ద మంగళవారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౹ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ ఆటో నడపరాదని హెచ్చరించారు. ప్రతి ఆటోకు నిబంధనలకు అనుగుణంగా నంబర్ ప్లేట్ ఉండాలని, ఫ్యాన్సీ నంబర్ ప్లేట్లు వాడకూడదని సూచించారు. ఆటో నడిపేటప్పుడు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, స్పీడ్‌గా వాహనం నడపరాదని, రాంగ్ సైడ్ డ్రైవ్ చేయరాదని, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటోలో అనుమతించిన సంఖ్యకు మించి ప్రయాణికులను ఎక్కించరాదని సూచించారు. ట్రాఫిక్ నియమాలు సక్రమంగా పాటిస్తే ప్రమాదాలు తగ్గి ప్రజల భద్రత కాపాడబడుతుందని ఏసీపీ సత్యనారాయణ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది ఆటో డ్రైవర్లు పాల్గొనగా, ట్రాఫిక్ శాఖ అధికారులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ముచ్చర్ల గ్రామంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



**హసన్ పర్తి జై భీమ్ న్యూస్**

ముచ్చర్ల గ్రామ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షుడు మండల రాజేందర్, ఉపాధ్యక్షుడు ఉజ్జేతుల శ్రీరాములు పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు పరస్పరం జయంతి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మొదటి పీహెచ్‌డీ పట్టా సాధించిన మండల సాంబయ్య ని సంఘ అధ్యక్షుడు రాజేందర్, ఉపాధ్యక్షుడు శ్రీరాములు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘ నాయకులు మాట్లాడుతూ ౹ మహర్షి వాల్మీకి చూపిన సత్యం, ధర్మం, సమానత్వం మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## అంబేద్కర్ ఆశయవాది, బౌద్ధుడు ఏసీపీ విష్ణుమూర్తి మృతి సమాజానికి తీరని లోటు

**హుజురాబాద్ మాల మహానాడు ఇన్‌చార్జి సొల్లు శంకర్**

**హుజురాబాద్ జై భీమ్ న్యూస్**

ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేసిన అంబేద్కర్ ఆశయవాది, బౌద్ధ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టిన ఏసీపీ విష్ణుమూర్తి మృతి సమాజానికి తీరని లోటు అని హుజురాబాద్ నియోజకవర్గ మాల మహానాడు ఇంచార్జి సొల్లు శంకర్ తెలిపారు. ఇటీవల మరణించిన ఏసీపీ విష్ణుమూర్తి భౌతిక దేహానికి మాల మహానాడు విద్యార్థి సంఘం సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు నాయకులు సొల్లు శంకర్ మాట్లాడుతూ – ప్రజాసేవలో ఆయన కృషి, నిజాయితీ, నిబద్ధత మన అందరికీ ఆదర్శప్రాయమైనవి. బౌద్ధమతం, అంబేద్కర్ తత్వం పట్ల ఆయన చూపిన కట్టుబాటు కొత్త తరాలకు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. విష్ణుమూర్తి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు విద్యార్థులు, స్థానిక నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.




## పోలీస్ అకాడమీలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

### హైద్రాబాద్ టిజిపిఏలో ఆధ్యాత్మిక వాతావరణం



**హైద్రాబాద్ (జై భీమ్ న్యూస్):**

ఆర్.బి.వి.ఆర్.ఆర్. తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపిఏ)లో మంగళవారం రోజు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, ఐపీఎస్ అధ్యక్షత వహించారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు అర్పించి, ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా డెప్యూటీ డైరెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ౹ "ధర్మో రక్షతి రక్షితః" అని, మనం ధర్మాన్ని కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రామాయణాన్ని చదివి, అందులోని ఆధ్యాత్మికత, నీతి, జీవన విలువలను అర్థం చేసుకోవాలని, రామాయణం మానవజాతికి మార్గదర్శకమని అన్నారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, ఐపీఎస్ మాట్లాడుతూ ౹ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం శాశ్వత స్ఫూర్తిదాయక గ్రంథమని, ఆయన చూపించిన నీతి, ధర్మబద్ధత, సద్గుణాలు ప్రతి పోలీసు అధికారి జీవితంలో కూడా ఆచరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ డైరెక్టర్లు కె.ఆర్.కె. ప్రసాద్, జి. వెంకటరావు, అసిస్టెంట్ డైరెక్టర్లు కే. నరహరి, పి.సి.వి. రమణ, భరత్, నాగేశ్వరరావు, డీఎస్పీలు సతీష్ కుమార్, సందీప్ రెడ్డి, ఎన్. రామారావు, ఏ. తిరుపతి, అకౌంట్స్ ఆఫీసర్ కె. యాదమ్మ తదితర అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యాలపై పెను భారం

## కే.యూ వి.సి, రిజిస్ట్రార్ లను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డా.నల్లాని శ్రీనివాస్





**జై భీమ్ న్యూస్ ( కే.యూ క్యాంపస్)**

కాకతీయ యూనివర్సిటీ విద్యా కళాశాల ప్రిన్సిపాల్‌గా, విద్యా విభాగ అధిపతిగా డాక్టర్ నల్లాని శ్రీనివాస్ ను నియమించినందుకు సోమవారం రోజున కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేసి కృతజ్ఞతలు తెలియజేశారు. కల్సిన వారిలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్, జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ కోలా శంకర్, డాక్టర్ గజ్జెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## చిరకాల స్నేహానికి చిహ్నం

**అధ్యాపకుల స్నేహం ఆదర్శం**
**అధ్యాపక మిత్రున్ని కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సాయం**
**సమాజానికి ఆదర్శంగా నిలిచిన అధ్యాపక స్నేహబంధం**



**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

తోటి అధ్యాపక మిత్రుని మరణం కుటుంబానికి తీరని లోటుగా భావించి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఉదారతను చాటుకున్న స్నేహితులు తోటి అధ్యాపకుడు తిరుపతి యాదవ్ మరణం విచారకరమని బాధాకరమని ఎంతో మనోవేదన చెంది సహచర అద్యాపకులంతా కలిసి తిరుపతి యాదవ్ కుటుంబానికి సహాయంగా నిలిచిన ఘటన సమాజాన్ని ప్రభావితం చేయడంతో పాటు తిరుపతి యాదవ్ పిల్లలను చూసి చలించివేసింది. సెరికల్చర్ విభాగంలో అధ్యాపకుడిగా కొంతకాలంగా పనిచేసిన డాక్టర్ మెడదుల తిరుపతి యాదవ్ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆయన మిత్రులు దేశాయిపేటలో తిరుపతి కుటుంబానికి రూ. 60వేలు ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబానికి తోడుగా ఉంటామని మిత్రులందరూ హామీ ఇచ్చారు. తిరుపతికి భార్య రమాదేవి, కుమారుడు ఫణింద్ర, కుమార్తె సాహితీ ఉన్నారు. కార్యక్రమంలో డాక్టర్ త్రికోవెల బిక్షపతి, డాక్టర్ మిడతపెల్లి రాంబాబు, డాక్టర్ గూటం రాజిరెడ్డి, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ రాము, డాక్టర్ విమల, డాక్టర్ వింధ్య రాణి, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ చంద్రమౌళి, స్వామి, శ్రీను, సురేష్, జీవన్, డాక్టర్ ఇమ్మడి రాజు, డాక్టర్ శివకుమార్, డాక్టర్ నేరేటి రాజు, డి.రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రికి దసరా ఆదాయం

**1030 కోట్లు దాటినట్లు అధికారుల వెల్లడి**

**విజయవాడ,అక్టోబరు7 (జై భీమ్ న్యూస్):**

విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వర ఆలయానికి రికార్డు స్థాయి హుండీ ఆదాయం వచ్చింది. దసరా నవరాత్రుల 11 రోజుల హుండీని మంగళవారం ఆలయ అధికారులు లెక్కించారు. 2025 దసరా హుండీ ఆదాయం రూ. 10.30 కోట్లు దాటింది. గత సంవత్సరం కంటే ఈ ఏడాది హుండీ ఆదాయం కోటి రూపాయలు ఎక్కువగా వచ్చింది. 2024 దసరా హుండీ నగదు రూ. 9.32 కోట్లు కాగా.. 2025లో రూ. 10.30 కోట్ల ఆదాయం చేరింది. రెండు రోజుల పాటు హుండీ లెక్కింపులు నిర్వహించారు ఆలయ అధికారులు. మొత్తం 106 సంచులు, 480 హుండీలు తెరచి లెక్కించారు. మొదటి రోజు హుండీ ఆదాయం రూ. 3.57 కోట్లు, రెండో రోజు రూ. 6.73 కోట్ల ఆదాయం చేరింది. మొత్తం బంగారం 387 గ్రాములు, వెండి 19 కేజీలు 450 గ్రాములు వచ్చింది. పలు దేశాల నుంచి విదేశీ కరెన్సీ ఇచ్చారు. భక్తుల విరాళాలతో అమ్మవారి హుండీ ఆదాయం రికార్డు స్థాయికి చేరింది. ఈ మేరకు విజయవాడ ఇంద్రకీలాద్రి ఆలయ అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.





**కే.యూ భూమిలో ఫిల్టర్ బెడ్ అధికారుల ఇష్టారాజ్యం**
**ప్రజా వ్యతిరేక కార్యక్రమానికి రాత్రివేళ ముమ్మర ప్రయత్నాలు అడ్డుకున్న గ్రామస్తులు**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన అధికారులు, గ్రామ చివరన నిర్మించుకోవాల్సిన బయో కంపోస్ట్ కర్మాగారాన్ని యూనివర్సిటీ పలివెల్పుల మధ్యలో కాకతీయ విశ్వవిద్యాలయ భూమి లీజుకు ఇవ్వబడిన రుద్రమాంబ ఫిల్టర్ బెడ్లో అర్ధరాత్రి అక్రమంగా గుంతలు తవ్వాడాన్ని స్థానిక గ్రామ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రజా ఆరోగ్యానికి విఘాతం కలిగించే పనులు ఫిల్టర్ బెడ్ అధికారులు ఇష్టారాజ్యంగా కొనసాగించినట్లయితే పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. హనుమకొండ సిటీ కీ సగం ప్రాంతానికి మంచినీటిని సరపర చేస్తున్న ఫిల్టర్ బెడ్, రా వాటర్ పంపు మధ్యలో కలుషిత కుళ్ళిన ద్రవ పదార్థాలను తడి చెత్త,పొడి చెత్తగా కుళ్ళిన కూరగాయలు, కలుషిత చెత్త, ప్లాస్టిక్, కెమికల్స్ డంపు చేయడం వల్ల మంచినీరు కలుషితమై పోయి సిటీలోని ప్రజలందరు అనారోగ్యం పాలు కావలసి వస్తుందని అధికారులు ఎందుకు ఆలోచించకపోతున్నారని, గ్రామస్తులు మండి పడుతున్నారు. ఫిల్టర్ బెడ్ లోపలి నుండి బయటకు వస్తున్న నీరుతో స్థానిక ప్రజలు రోడ్ రవాణా కు విపరీతమైన ఇబ్బందులు ఎదురవుతుండగా ఇంతలోనే అధికారులు మరొక్క దుర్బలమైన పనిని చేపట్టుతుండడం స్థానికులు ఏమాత్రం సహించుకోలేకపోతున్నారు. అధికార హోదాలో ఉండి ప్రజా విఘాతం కలిగిస్తే, పనులు చేపట్టు తే, చట్టపరమైన చర్యలకు వెనుకాటా వెయ్యబోమని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. దీనిపై స్థానిక శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజు ప్రత్యేకమైన చొరవ చూపి నగర ప్రజల ఆరోగ్య రక్షణకు భద్రత కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు. పూర్తి వివరాలు పరిశీలించగా సోమవారం కాకతీయ రుద్రమాంబ ఫిల్టర్ బెడ్లలో పలివేల్పుల గ్రామస్తులు అక్రమంగా చేపడుతున్న నిర్మాణానికి వ్యతిరేకంగా ధర్నా చేశారు. స్థానిక సీ.ఐ రవికుమార్ సహాయంతో నిర్మాణాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మొదటి డివిజన్ పలివెల్పుల గ్రామ శివారులో గల ఫిల్టర్ బెడ్ ప్రాంగణంలో ఇట్టి పనులు రహస్యంగా రాత్రుల్లో జరుగుతున్నాయని తెలుసుకున్న స్థానికులు గ్రామ ప్రజలు సంఘటన స్థలానికి పెద్ద ఎత్తున చేరి ధర్నా నిర్వహించారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక సీ.ఐ రవికుమార్ తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని అధికారులు చేపడుతున్న పనిపై వివరాలు ఆరా తీసి స్థానికులు విన్నవించుకున్న గోడును తక్షణమే పరిశీలించి ప్రజలకు నిరుపయోగమకరమైన పనులను చేపట్టడానికి వీలులేదని అధికారులకు తెలియజేస్తూనే ప్రత్యామ్నాయ మార్గంలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని గ్రామస్తులకు, అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారానికి మార్గం చూపారు. ప్రజల ఆరోగ్యాల పట్ల రక్షణ కల్పించాల్సిన భద్రత స్థానిక పోలీస్ అధికారిగా తనపై ఉంటుందని బహిరంగంగా తెలియజేయడంతో పాటు అధికారులు గుంతలు తీసే పనిని ఎక్కడికక్కడే తక్షణమే నిలిపివేయాలని గ్రామస్తుల సమక్షంలో సమస్యను సహృదయ భావంతో పరిష్కారం మార్గం చూపించిన కే.యు సి.ఐ రవికుమార్ కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 100 కు పైగా గ్రామస్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 80 శాతం పత్తి కొనుగోళ్లు

**సిసిఐ ద్వారానే నేరుగా కొంటాం.. 122 కొనుగోలు సెంటర్ల ఏర్పాటు**
**కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్**

న్యూఢిల్లీ,అక్టోబరు7 (జై భీమ్ న్యూస్): తెలంగాణలో 80 శాతం పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ స్పష్టం చేశారు. తెలంగాణలో 20 లక్షల మంది పత్తి రైతులు ,18 లక్షల హెక్టార్లలో పత్తి పంట పండిస్తున్నారని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు సహకారం ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. పత్తి రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అప్లికేషన్ ప్రారంభించిదని... రైతులు అందులో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. మంగళవారం కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఢిల్లీలో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో గిరిరాజ్ సింగ్ మాట్లాడారు. గతంలో పత్తిని ఎంత సేకరించామో.. ఈ ఏడాది కూడా అలానే పత్తిని సేకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో పత్తి కొనుగోళ్ల కోసం గతేడాది 110 సెంటర్లు ఉన్నాయని.. ఇప్పుడు122 సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తనను కోరారని చెప్పుకొచ్చారు. గతంలో ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం అయ్యాయని.. ఇప్పుడు కూడా దుర్వినియోగం అవుతున్నాయని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించడమే కాదని.. రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం నిలవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తమ బాధ్యత నుంచి ఎందుకు తప్పుకుంటుందని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఎంత పత్తి ఉత్పత్తి అయితే అంత కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రైతులకు స్మార్ట్ ఫోన్స్ లేకుండానే నిధులు వెళ్తున్నాయా అని ప్రశ్నించారు గిరిరాజ్ సింగ్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013 నుంచి 2014 వరకు రూ. 12, 500 కోట్ల పత్తి కొనుగోళ్లు చేస్తే.. ప్రస్తుతం రూ. 73,000 కోట్ల పత్తి కొనుగోళ్లు జరిగాయని వెల్లడించారు. రూ. 65 వేల కోట్ల పత్తి కొనుగోళ్లు కేవలం తెలంగాణ నుంచే జరిగాయని వెల్లడించారు. ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్నదాతల ఆదాయం రెట్టింపు చేసేందుకు చర్యలు చేపట్టామని ఉద్ఘాటించారు. 2014లో క్వింటా పత్తి ధర రూ. 3,700లు ఉంటే.. ఇప్పుడు క్వింటా రూ. 7,710ల ధర ఉందని నొక్కిచెప్పారు. మరో గ్రేడ్ రకం గతంలో క్వింటా రూ. 4 వేలు ఉంటే.. ప్రస్తుతం క్వింటా రూ. 8,110లుగా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు మద్దతుగా నిలవాలని సూచించారు. పత్తిలో తేమ శాతాన్ని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ స్థాయిలో ఓ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్రప్రభుత్వం క్వాలిటీ సీడ్స్ ఇవ్వాలని గిరిరాజ్ సింగ్ సూచించారు.

## మద్యం మాఫియాను నడిపిందే జగన్

**తంబళ్లపల్లి కల్తీ మద్యంలో ఎవరున్నా వదలం**
**మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి**

విజయవాడ,అక్టోబరు7 (జై భీమ్ న్యూస్): ఏపీలో మద్యం మాఫియా తయారు చేసింది మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కాదా అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. మాజీ మంత్రి పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సౌతాఫ్రికాలో వైసీపీ పెద్దలకు మద్యం వ్యాపారాలు లేవా..? అని నిలదీశారు. మంగళవారం కృష్ణా జిల్లాలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. తంబల్లపల్లి కల్తీ మద్యం వెనుక ఉన్న మూలాలు అన్నింటినీ బయటకు తీస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఎంతటి వాళ్లు ఉన్నా విడిచి పెట్టం, అవసరమైతే పీడీ యాక్ట్‌లు కింద కేసులు నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. తంబల్లపల్లి వద్ద కల్తీ మద్యాన్ని గుర్తించింది తమ ఎక్సైజ్ శాఖ అధికారులేనని స్పష్టం చేశారు. నిరంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్ చేస్తున్నామని.. కాబట్టే కల్తీ మద్యాన్ని గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకున్నామని క్లారిటీ ఇచ్చారు. తమ పార్టీ వాళ్లు ఇద్దరు ఉన్నారని తెలిసిన వెంటనే.. ఆ ఇద్దరినీ పార్టీ నుంచి సస్పెండ్ చేసి కేసులు నమోదు చేయించామని గుర్తుచేశారు. కల్తీ మద్యంపై శాఖాపరంగా సమగ్ర విచారణ జరుగుతోందని చెప్పుకొచ్చారు. బాధ్యులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాణ్యమైన మద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. అత్యున్నత ప్రమాణాలతో మద్యాన్ని పరీక్షించిన తర్వాతనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

## పైడితల్లి సిరిమానోత్సవం ప్రారంభం

**వేడుకలో పాల్గొన్న ప్రముఖులు.. బొత్స దంపతులకు తప్పిన ప్రమాదం**

**విజయనగరం,అక్టోబరు7(జై భీమ్ న్యూస్):**

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రధాన ఘట్టమైన సిరిమానోత్సవం కన్నులపండువగా ప్రారంభమైంది. పూజారి వెంకటరావు సిరిమానును అధిరోహించారు. చదరగుడి నుంచి విజయనగరం కోట వరకు సిరిమానును ఊరేగించనున్నారు. ముందుగా పాలధార, తెల్ల ఏనుగు, జాలరివల, అంజలి రథం ఊరేగింపుగా వెళ్తుండగా.. భక్తుల జయజయ ధ్వానాల నడుమ అమ్మవారి సిరిమాను ముందుకు సాగుతోంది. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు సిరిమానును దర్శించుకున్నారు. ఇదిలావుంటే పైడితల్లి సిరిమానోత్సవాల్లో స్వల్ప అపశ్రుతి చోటు చేసుకుంది. శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ దంపతులు, మాజీ ఎమ్మెల్యే అప్పల నరసయ్య, మాజీ ఎంపీ బెల్లం చంద్రశేఖర్ కూర్చుకున్న వేదిక కూలిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ఆపద వాటిల్లలేదు. వేదిక వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న విజయనగరం గ్రామీణ సీఐ అశోక్ చేతికి స్వల్ప గాయమైంది. శాసనమండలి ప్రతిపక్ష నేత, వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త బొత్స సత్యనారాయణ కుటుంబానికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. బొత్స కుటుంబం విజయనగరంలో శ్రీ పైడితల్లి సిరిమానోత్సవం చూస్తుండగా వేదిక కూలింది. బొత్స కుటుంబంకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేయగా.. సిరిమానోత్సవం ప్రారంభమైన కాసేపటికే వేదిక ఒక్కసారిగా కూలింది. ఈ ఘటనలో బొత్స కుటుంబ సభ్యులకు ఏమీ కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సిరిమానోత్సవ తిలకానికి ప్రత్యేకంగా అర్బన్ బ్యాంక్ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన వేదిక అకస్మాత్తుగా కూలిపోయింది. శ్రీ పైడితల్లి సిరిమానోత్సవంలో వేదిక కూలడంతో ఎస్సై అశోక్, మరో చిన్నారికి గాయాలు అయ్యాయి. ఇద్దరిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. బొత్స కుటుంబ సభ్యులు కూర్చున్న ముందర వేదిక ఒక్కసారిగా కూలింది. దాంతో బొత్స, ఆయన సతీమణి ఝాన్సీ లక్ష్మి ఒక్కసారిగా షాక్ అయ్యారు. అక్కడికి సెక్యూరిటీ రాగా.. తనకు ఏమీ కాలేదని, కింద పడిన వారికి సాయం చేయండని బొత్స సూచించారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నాసిరకంగా వేదిక ఏర్పాటు చేశారని వైసీపీ నేతలు ఆరోపణలు చేశారు. సిరిమానోత్సవానికి అనుగుణంగా ఏర్పాటైన వేదిక మౌలికంగా బలహీనంగా ఉండటమే ఈ ప్రమాదానికి కారణమని ఆరోపిస్తున్నారు. భద్రతా ఏర్పాట్లలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని పలువురు విమర్శిస్తున్నారు.

## నవీన్ యాదవ్ వైపే మొగ్గు

**అధిష్టానానికి పేరు సిఫార్సు.. పోటీ నుంచి తప్పకున్న బొంతు**

**హైదరాబాద్,అక్టోబరు7 (జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ కి లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీ శ్రేణులతో మంగళవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో నవీన్ యాదవ్ వైపు సీఎం రేవంత్ రెడ్డి మొగ్గు చూపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి రేసులో నుంచి తప్పుకున్నట్లు బొంతు రామ్మోహన్ ప్రకటించారు. జూబ్లీహిల్స్ అభ్యర్థిని కాంగ్రెస్ హై కమాండ్ నిర్ణయిస్తుందని బొంతు రామ్మోహన్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తాను పనిచేస్తానని బొంతు రామ్మోహన్ ప్రకటించారు. మరోవైపు.. జూమ్ సమావేశంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ సెక్రటరీలు, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చేసిన సర్వే రిపోర్టులు , అభ్యర్థుల సామాజిక అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. అయితే, రెండు పేర్లతో ఏఐసీసీకి సిఫారసు చేయాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు.


జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem



# కమల్, రజనీ మల్టీస్టారర్ మూవీ

**తాను దర్శకత్వం వహించడం లేదన్న ప్రదీప్ రంగనాథ్**

అగ్ర కథానాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్ 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్ పంచుకోనున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ అధికారికమైనప్పటినుంచి దీనికి సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కోలీవుడ్ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై ఆయన స్పందిస్తూ... తాను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదని తెలిపారు. ఆ సినిమాకు నాకు దర్శకత్వం ఆఫర్ వచ్చిందో, లేదో కూడా నేను చెప్పను. కానీ, నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదు. ఎందుకంటే ప్రస్తుతం దర్శకత్వం మీద కంటే యాక్టింగ్ మీదే ఫోకస్ పెట్టాలనుకుంటున్నాను. కమల్-రజనీకాంత్ మల్టీస్టారర్ గురించి ఇంతకంటే ఏం చెప్పలేనని అన్నారు. నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని. ఇప్పటివరకూ విడుదలైన ఆయన సినిమాలు మొదటిరోజు మొదటి ఆట చూశాను. 'డ్రాగన్' విడుదలయ్యాక ఆయన నన్ను ప్రశంసించారు. ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ప్రదీప్ తెలిపారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ ఈ మల్టీస్టారర్ గురించి అధికారికంగా వెల్లడించారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసిరానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది.





# కాంతారా మూవీకి క్రికెటర్ రాహుల్ ఫిదా

రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ మైథలాజికల్ ఫిల్మ్‌కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫిదా అయ్యారు. తన ఇన్‌స్టా స్టోరీలో దీనిపై పోస్ట్ పెట్టారు. కాంతార చాప్టర్ 1 చూశాను. మరోసారి రిషబ్ తన ప్రతిభతో మేజిక్ చేశారు. మంగుళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారని కేఎల్ రాహుల్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు కాంతార టీమ్ స్పందించింది. ఇది చూశాక ఎంతో గర్వంగా ఉందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇది టీమ్ అందరికీ నిజంగా విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. కేఎల్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపింది. కేఎల్ రాహుల్ తనకు 'కాంతార' సినిమా అంటే ఎంతో ఇష్టమని ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై దిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన తర్వాత రాహుల్ చేసుకున్న సెలబ్రేషన్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీనిపై కేఎల్ స్పందిస్తూ.. మ్యాచ్ గెలిచాక సెలబ్రేషన్స్ నా ఫేవరెట్ సినిమాల్లో ఒకటైన 'కాంతార' స్ఫూర్తితో చేశాను. నేను ఇక్కడ ఆడుతూ పెరిగాను అని చెప్పడం నా సెలబ్రేషన్స్ ఉద్దేశం అని తెలిపారు.



# కార్తికేయ తొలిహీరో..అల్లరి నరేశ్






మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'కార్తికేయ' చిత్రం కోసం తొలుత అల్లరి నరేశ్‌ను అడిగారట. ఆయనను ఉద్దేశించి కథను సిద్ధం చేసుకున్నట్లు చందు మొండేటి తెలిపారు. ఈ సినిమా నిఖిల్ చేయగా టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేసింది. హీరో నిఖిల్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సుమారు రూ.6 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.20 కోట్లు వసూళ్లు సాధించింది. ముందుగా ఈ కథను దర్శకుడు చందూ మొండేటి.. నరేశ్‌కే వినిపించారు. స్టోరీ తనకు బాగా నచ్చినా ఒక్క కారణంతో ఆయన ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించలేదు. అదేంటంటే.. సుబ్రహ్మణ్యపురం అనే గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో పాములు ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సన్నివేశాలే ఈ సినిమాకి కీలకం. వ్యక్తిగతంగా తనకు పాములంటే భయపడడం వల్ల నరేశ్ ఆ సినిమాని తిరస్కరించారట. ఓ ఇంటర్వ్యూలో ఆయనే ఈ వివరాలు పంచుకున్నారు. బయటేకాదు సినిమాల్లో కనిపించే పాముల దృశ్యాలను చూసినా ఇప్పటికీ భయపడతానన్నారు. ఈ సినిమాకి సీక్వెల్‌గా 'కార్తికేయ 2' రూపొందింది. 'కార్తికేయ' పార్ట్ 2 నిఖిల్‌కి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఒకవేళ అల్లరి నరేశ్ 'కార్తికేయ'లో నటించి ఉంటే అప్పటి నుంచే ఆయన సీరియస్ కథల్లో కనిపించేవారేమో. సీరియస్ లుక్‌లో ప్రేక్షకులు తనని అంగీకరిస్తారా, లేదా? అనే సందేహానికి 'మహర్షి' చిత్రంలో పోషించిన రవిశంకర్ పాత్ర జవాబుగా నిలిచిందని, ఆ క్యారెక్టరే పవర్‌ఫుల్ స్టోరీల్లో నటించేందుకు ధైర్యాన్నిచ్చిందని నరేశ్ మరో సందర్భంలోనూ పంచుకున్నారు. వరుసగా యాక్షన్ తరహా స్జబెక్ట్‌లకే పరిమితం కాకుండా కామెడీ సినిమాలూ చేస్తుంటానని చెప్పారు.

# అప్పుడే ఓటిటిలోకి ఇడ్లీ కొట్టు

తమిళ స్టార్ హీరో ధనుష్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా తెలుగులో ఇడ్లీ కొట్టు. అక్టోబర్ 1న దసరా కానుకగా విడుదలైన ఈ సినిమా మొదటి షో నుంచే థియేటర్లలో మంచి హిట్ టాక్ దక్కించుకుంది. విమర్శకుల ప్రశంసలు, ప్రేక్షకుల ఆదరణ ? రెండింటిని సొంతం చేసుకుంది. ఇక తాజాగా ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఎంట్రీకి సిద్ధమవుతున్నట్లు టాక్ నడుస్తోంది.రిలీజ్ అయిన నెల రోజుల్లోపే డిజిటల్ ప్రీమియర్‌కి వస్తుందన్న వార్త ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న దాని ప్రకారం, ఇడ్లీ కడై ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకొగా. ఈ సినిమా అక్టోబర్ 29 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుందని టాక్ వినిపిస్తోంది. అంటే, థియేటర్లలో ఇంకా రన్ అవుతున్నప్పుడే డిజిటల్ ఎ÷-లాట్‌ఫార్మ్‌కి రావడం పెద్ద సర్ప్రైజ్. ఇక ధనుష్ కేవలం హీరోగానే కాకుండా రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా కూడా పనిచేయడం ఈ మూవీకి మరింత హైప్ తెచ్చింది. అరుణ్ విజయ్, సత్యరాజ్, సముద్రఖని, నిత్యా మీనన్, షాలిని పాండే వంటి స్టార్స్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ కథలో ధనుష్ 'మురుగన్' పాత్రలో కనిపిస్తాడు. కుటుంబ వారసత్వాన్ని కాపాడుకోవడం, ఆధునిక ఆశయాలను నెరవేర్చుకోవడం మధ్య కన్ఫ్యూజ్ అయ్యే యువకుడి ఎమోషనల్ జర్నీని ఈ సినిమా చూపిస్తుంది. చివరికి తన మూలాలను తిరిగి చేరుకునే మురుగన్ పాత్రలో ధనుష్ నేచురల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. తిరుచిత్రంబలం తర్వాత నిత్యా మీనన్‌తో ఆయన జోడీ ఈ సినిమాకు మరో హైలైట్. జివి ప్రకాష్ మ్యూజిక్ కూడా సినిమాకు బలంగా నిలిచింది. మొత్తంగా, థియేటర్లలో బజ్ క్రియేట్ చేసిన ఇడ్లీ కడై ఇప్పుడు ఓటీటీ లోనూ అదే మంత్రాన్ని కొనసాగించనుంది.

